# స్వప్రయోజనాల కోసమే ఉద్యమాలు

## ..సీమ తెలంగాణ వేదిక

కర్నూలు డిసెంబర్ 9 (ఆర్ఎమ్‌సి ప్రతినిధి).... ఏ ప్రాంతంలోనైనా ఉద్యమాలు స్వప్రయోజనాల కోసం చేస్తే సత్ఫలితాలు ఇవ్వవని రాయలసీమ తెలంగాణ వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఎన్ శ్రీరాములు విమర్శించారు. మంగళవారం ఉదయం స్థానిక సీమ తెలంగాణ వేదిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వేదిక వ్యవస్థాపకులు కొత్తూరు సత్యనారాయణ గుప్త అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎన్ శ్రీరాములు మాట్లాడుతూ రాష్ట్ర విభజన జరిగే ముందు అభివృద్ధి జరగాలని, అభివృద్ధి లేకుండా విభజన జరిగితే నష్టం వాటిల్లుతుందన్నారు. అభివృద్ధి జరిగితే ఉద్యమాలు ఉండవని, ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించుకోవాలన్నారు. గతంలో అనేక మంది ఉద్యమాలు చేశారని,




వారికి పదవులు రాగానే ఆ ఉద్యమానికి మంగళం పాడారని, ఈ ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థులు బలి కావడం తప్పా, ఒరిగేది ఏమి ఉండదన్నారు. జిల్లాల వారిగా వివరాలను సేకరించి ఏ పనులు చేస్తే ఆ ప్రాంతం అభివృద్ధి జరుగుతుందో వాటిని గుర్తించి ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. ఉద్యమాల వైపు విద్యార్థులు పాల్గొనకూడదని, విద్యార్థుల భవిష్యత్తు అంధకారం అవుతుందని, వారి పై కళలు కన్న తల్లిదండ్రుల ఆశలు నెరవేరవేరడమే కాక, బంగారు భవిష్యత్తు బుగ్గిపాలు అవుతుందన్నారు. ఏ ప్రజాప్రతినిధి అయినా ఆయా ప్రాంతాల పై దృష్టి సారించడం లేదని, కేవలం వారి పేరు ప్రతిష్టల కోసం చేస్తున్న ప్రయత్నాలుగా ఉన్నాయన్నారు. రాయలసీమ తెలంగాణ వేదిక వ్యవస్థాపకులు కొత్తూరు సత్యనారాయణ గుప్త మాట్లాడుతూ ఐకమత్యంగా ఉన్నప్పుడే తెలంగాణ ప్రాంతం నుండి బాగో అని హెచ్చరిస్తున్న కేసిఆర్, రేపు తెలంగాణ ఇస్తే ఇతర ప్రాంతాల పరిస్థితి ఏలా ఉంటుందో చెప్పుకోలేని స్థితి ఉందన్నారు. కేవలం 10 మంది శాసనసభ్యులు ఉన్న టిఆర్ఎస్ బెదిరింపులకు భయపడి ప్రత్యేక రాష్ట్రం ఇస్తే ఆంధ్రప్రదేశ్‌ను ఐదు రాష్ట్రాలుగా చేయాల్సి వస్తుందన్నారు. బెదిరింపులకు, స్వప్రయోజనాల కోసం చేసే దీక్షలు రాష్ట్రానికే నష్టం అన్నారు. ప్రాంతాల అభివృద్ధి జరిగితే సమైక్యవాదం ఏర్పడుతుందని, ఇటువంటి ఉద్యమాలు ఉండవని ఆయన తెలిపారు. విద్యార్థులు చేస్తున్న ఆందోళనలు విరమించుకోవాలని, ప్రభుత్వ ఆస్తులు నష్టం వాటిల్లితే అన్ని ప్రాంతాల పై భారం పడుతుందని, ముఖ్యంగా తెలంగాణ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి త్యాగరాజు కూడా పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రాంతాల్లో శాంతి కోసం కర్నూలు, కడప పోలీసులు

(కొత్తూరు సత్యనారాయణ గుప్త)

కర్నూలు డిసెంబర్ 9 (ఆర్ఎమ్‌సి ప్రతినిధి).. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం టిఆర్ఎస్ అధినేత టి చంద్రశేఖర్ రావు ఆమరణదీక్షలో భాగంగా జరుగుతున్న ఆందోళనను అదుపులో ఉంచేందుకు కర్నూలు, కడప జిల్లాల నుండి వందలాది పోలీసు బలగాలను పంపించినట్లు సమాచారం. గత వారం రోజులుగా తెలంగాణ ప్రాంతంలో జరుగుతున్న ఆందోళలను




అదుపులో ఉంచేందుకు వివిధ జిల్లాల పోలీసులను, ఉన్నత స్థాయి పోలీస్ అధికారులను హైదర బాద్‌కు తరలించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో వీలైనంత వరకు శాంతిభద్రతలను కాపాడుకునే ప్రయత్నాలు సాగిస్తుంది. కాని ఈ ఉద్య మం విద్యార్థుల చేతుల్లో పోవడంతో పోలీసులకు పని తప్పలేదు. విద్యార్థు లపై లాఠీఛార్జ్ చేయడంతో విద్యార్థులు కూడా పోలీసుల పై రాళ్ళు రువ్వడం ప్రారంభించారు. తెలంగాణ బంద్‌ను 48 గంటలు ప్రకటించడంతో పోలీసు లు నిరంతరం నిఘా ఉంచి




విధ్వంసంను వీలైనంత వరకు తగ్గించే ప్రయత్నాలు సాగిస్తున్నా, విద్యార్థుల శక్తి ముందు పోలీసుల శక్తి ఉన్నా, విద్యార్థుల ప్రాణాలను బలి చేయడం భావ్యంకాదన్న నెపంతో పోలీసులు ఉన్నట్లు తెలుస్తోంది. ఆందోళన మరింత ఉదృతం కాకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇది ఇలా ఉండగా ఉన్న పోలీస్ బలగాలు తెలంగాణ ప్రాంతాలకు పంపించడంతో సీమలో ఏ రాయలసీమ ఉద్యమం ఎక్కడ మొదలౌతుందో, ఎప్పుడో అన్న భయం కూడా పోలీస్ వర్గాల్లో నెలకొన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సీమ ఉద్యమం ఇప్పుడే ప్రారంభమై టిఆర్ఎస్ అధినేత చంద్రశేఖర్ రావు దిష్టిబొమ్మలను తగులపెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కాని ఇటువంటి చర్యలకు పాల్పడటం భావ్యం కాదని, దిష్టిబొమ్మలను తుగలబెట్టడం తగదని రాయలసీమ హక్కుల ఐక్యవేదిక అధ్యక్షులు టిజి వెంకటేష్ సీమ ప్రజలను కోరారు. తెలుగువారి కోసం ఆమరణనిరాహారదీక్ష చేసిన పొట్టిశ్రీరాములు విగ్రహానిన ధ్వంసం చేయడంతో సీమలో ఉద్యమం ప్రారంభమైందని చెప్పవచ్చు. నిద్రపోతున్న సింహాలను లేపడమంటే ఇదేనేమో. రానున్న రోజుల్లో సీమ ఉద్యమం మరింత ఉదృతం చేసేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారు. దీని పై ఇంటలిజెన్స్ వర్గాలు ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుని శాంతిభద్రతలను కాపాడే దిశలో ఉన్నట్లు తెలుస్తోంది.

# శాంతి ర్యాలీగా చలో అసెంబ్లీ

## విద్యార్థి సంఘాల జేఏసీ ప్రకటన

హైదరాబాద్, డిసెంబర్ 9: ఈ నెల 10న తలపెట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని అడ్డుకోవాలనుకున్న సర్కారును తెలంగాణ విద్యార్థుల జేఏసీ సంశయంలోకి నెట్టింది. 'అసెంబ్లీ ముట్టడి' శాంతియుతంగా నిరసన తెలిపే ర్యాలీ మాత్రమేనని జేఏసీ నాయకులు డి.రాజారాం యాదవ్, మర్రి అనిల్‌కుమార్, కిషోర్, కుమారస్వామి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని తాము హింసాయుతం చేయనున్నామని ప్రచారం చేస్తూ, ఉద్యమాన్ని అణచడానికి ప్రభుత్వంతో పాటు, కొంతమంది కాంగ్రెస్ నేతలు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలోని తెలంగాణ ప్రజాప్రతినిధులు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుపై అధిష్ఠానాన్ని ఒప్పించలేకపోయారని.. దీంతోవారు రాజీనామాలు చేసి ఉద్యమంలోకి రావాలని పిలుపునిచ్చారు.

తెలంగాణ ప్రజాప్రతినిధులు సర్కారుపై ఒత్తిడి తెచ్చి ఈ ప్రదర్శనను అడ్డుకోకుండా చూడాలని కోరారు. కవ్వింపు చర్యలకు పాల్పడితే జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

ఓయూ క్యాంపస్ నుంచి పోలీసులను వెనక్కి పిలిపించాలని, మూసి వేసిన హాస్టళ్లను తెరిపించాలని డిమాండ్ చేశారు. మంత్రులు దానం నాగేందర్, ముఖేష్ గౌడ్.. తెలంగాణ వ్యతిరేక శక్తుల చేతుల్లో కీలు బొమ్మలని ఆరోపించారు. విద్యార్థులు వారికి తగిన గుణపాఠం చెబుతుందని హెచ్చరించారు.

శాంతి ర్యాలీని అనుమతించండి: గద్దర్

ఉస్మానియా విద్యార్థులు శాంతియుతంగా నిర్వహించనున్న ర్యాలీకి అనుమతి ఇవ్వాలని డీజీపీ గిరీశ్ కుమార్‌కు ప్రజా గాయకుడు గద్దర్ మంగళవారం వినతిపత్రం ఇచ్చారు. విద్యార్థులు శాంతియుతంగా ఉద్యమాలు కొనసాగించాలని డీజీపీ పేర్కొనడాన్ని స్వాగతిస్తున్నట్లు గద్దర్ తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీలో శాంతిని నెలకొల్పే బాధ్యత విద్యార్థులతో పాటు రాజకీయ నాయకులు, పోలీసులపై ఉందని పేర్కొన్నారు.

# కేసీఆర్ చికిత్సకు సహకరించడం లేదు: వైద్యులు

హైదరాబాద్: నిమ్స్‌లో దీక్ష చేపడుతున్న తెరాస అధినేత కె.చంద్రశేఖర్‌రావు స్పృహలోనే ఉన్నారని, మాట్లాడుతున్నారని నిమ్స్ వైద్యులు తెలిపారు. అయితే వైద్యం చేయడానికి మాత్రం కేసీఆర్ సహకరించడం లేదని వైద్యులు తెలిపారు. నిన్నటి కన్నా బాగా నీరసంగా ఉన్నారని సాధ్యమైనంత త్వరగా ఆహారం తీసుకోవాలని వారు హెచ్చరించారు.

# ఇంద్రకీలాద్రిని పోటెత్తిన భక్తజనం

విజయవాడ: బెజవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న కనకదుర్గ అమ్మవారిని దర్శించుకునేందుకు వేల సంఖ్యలో భక్తులు పోటెత్తారు. సుమారు 50వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించినట్లు ఆలయ అధికారులు తెలిపారు. అయితే ప్రసాదం దొరక్క అనేక మంది భక్తులు ఇబ్బందులు పడ్డారు. కేశఖండనం వద్ద భక్తుల నుంచి అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారని వారు వాపోయారు.

# ఆందోళనకారుల్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు

హైదరాబాద్: తెలంగాణ ప్రాంతంలోని వివిధ జిల్లాల్లో ఆందోళనకు పాల్పడుతున్న జేఏసీ నాయకుల్ని, తెరాస కార్యకర్తల్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరులో జేఏసీ నేతల ఇళ్లపై పోలీసులు దాడి చేసి 8మందిని కస్టడీలోకి తీసుకున్నారు. వరంగల్, నిజామాబాద్, కామారెడ్డి, బోధన్ తదితర ప్రాంతాల్లోని తెరాస, ఎమ్మార్పీఎస్, విద్యార్థి సంఘాల నాయకుల్ని పోలీసులు అరెస్టు చేశారు.

# మూడు కొత్త రైళ్లకు మమత పచ్చజెండా

బెంగుళూరు, డిసెంబర్ 9: చట్ట వ్యతిరేకంగా ఇసుక లారీ యజమానులు చేపట్టిన సమ్మెను తక్షణం విరమించని పక్షంలో లారీ యజమానులపై చర్యలు తప్పవని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి ఆర్.అశోక్ హెచ్చరించారు. లారీ యజమానుల బ్లాక్‌మెయిలింగ్‌కు ప్రభుత్వం లొంగి వచ్చేది లేదని స్పష్టం చేశారు. ఇసుక లారీ యజమానులు పదే పదే సమ్మె దారి పడుతూ ప్రజలను, ప్రభుత్వాన్ని ఇబ్బందికి గురిచేయడం తగదన్నారు. ఇసుక లారీ యజమానుల సమ్మె చర్యలను నియంత్రించడానికి ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయించనున్నట్లు తెలిపారు. లారీ యజమానుల డిమాండ్ల పరిష్కారం గురించి ఇప్పటికే యజమానుల సంఘంతో ఐదారు సార్లు చర్చలు జరిపినట్లు తెలిపారు.

# తెలంగాణ బంద్ ఐటి కంపెనీలకు షాక్

హైదరాబాద్: ఎన్నడూ లేని విధంగా నలభై ఎనిమిది గంటల పాటు కొనసాగిన తెలంగాణా బంద్ ప్రభావం ఐటి కంపెనీలపై స్పష్టంగా కనిపించింది. గ్లోబల్ మార్కెట్‌కు 24/7 బేసిస్‌లో సేవలు అందించే ఐటి సంస్థలు బంద్ కారణంగా ఉద్యోగుల హాజరు శాతం పడిపోవడంతో కంపెనీలు విలవిల్లాడాయి.

బంద్ రోజుల్లో ఐటి కంపెనీల్లో ఉద్యోగుల సగటు హాజరు శాతం 60 శాతం లోపు మాత్రమేనని హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎక్స్‌పోర్టర్స్ అసోసియేషన్ (హైసియా) అధ్యక్షుడు ఎం నరసింహారావు అంటున్నారు. దీనితో ఐటి కంపెనీల కార్యకలాపాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అసలే గ్లోబల్ మాంద్యంతో తీవ్రంగా దెబ్బతిన్న ఐటి కంపెనీలు ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాయి.

ఈ తరుణంలో తెలంగాణా ఉద్యమం కారణంగా జరిగే బంద్‌లు కంపెనీల పాలిట శాపంగా మారాయి. సాఫ్ట్‌వేర్ సేవలు అందించే కంపెనీలకు బంద్ సమస్యగా కనిపించకపోయినప్పటికీ ఔట్‌సోర్సింగ్‌ను నమ్ముకున్న ఐటిఇఎస్ కంపెనీలు మాత్రం వణికిపోయాయి. 24/7 బేసిస్‌లో సేవలు అందించే ఈ కంపెనీల్లో హాజరు శాతం 90 శాతానికి తగ్గడంతో సతమతమయ్యాయి.

హైదరాబాద్‌కు చెందిన ఒక ప్రముఖ కంపెనీ ఐటి విభాగంలో హాజరు శాతం 30 శాతానికి పడిపోయింది. నాన్ ఐటి విభాగంలో ఉద్యోగుల హాజరు శాతం కాస్త మెరుగ్గా 70 శాతంగా నమోదైంది. దాదాపుగా ఐటి ఉద్యోగులందరూ సొంత వాహనాలు కలిగినవారే.

అయినా.. పెట్రోల్ బంకుల బంద్ కారణంగా వీరు ఇళ్లలోనుంచి కదలలేకపోయారు. ప్రజాస్వామ్య దేశంలో నిరసనను తెలియజేసే హక్కు ప్రజలకు ఉందని, అయితే ఐటి కంపెనీలు గ్లోబల్ క్లయింట్లకు 24/7 బేసిస్‌లో సేవలు అందిస్తున్న విషయాన్ని మరిచిపోరాదని నాస్కామ్ అధ్యక్షుడు సోమ్ మిట్టల్ పేర్కొన్నారు. ఇలాంటి బంద్‌లతో హైదరాబాద్ ఐటి ప్రతిష్ట మసకబారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఇండియాకే ఐటి హబ్‌గా ఖ్యాతి గడించిన హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహించే కంపెనీలు 2.5 లక్షల మంది ఉద్యోగులకు ఉపాధిని అందిస్తున్నాయి. తరచుగా బంద్‌లు సంభవించిన పక్షంలో ప్లాన్-బిని అనుసరించాల్సిన పరిస్థితి కంపెనీలకు ఏర్పడుతుందని సోమ్ మిట్టల్ అంటున్నారు. ఉప్పల్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహించే ప్రముఖ ఔట్‌సోర్సింగ్ సంస్థ జెన్‌పాక్ కార్యాలయ అద్దాలను ఆందోళనకారులు ధ్వంసం చేయడం ఐటి కంపెనీల టెన్షన్‌ను మరింత పెంచింది. 'ఏ పరిశ్రమనైనా బంద్‌లు దెబ్బతీస్తాయి. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను పరిశ్రమ పరిశీలిస్తోందని' సిఐఐ ఎపి చాప్టర్ వై. హరిశ్చంద్ర ప్రసాద్ వ్యాఖ్యానించారు.

# ప్రత్యేక రాయలసీమ కోసం ఆమరణ దీక్ష

## ఆర్ఎస్ఎస్ అధ్యక్షుడు సుబ్బారెడ్డి హెచ్చరిక

బెంగళూరు, డిసెంబర్ 9: ప్రత్యేక తెలంగాణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించే పక్షంలో, దానికంటే ముందుగా ప్రత్యేక రాయలసీమ ఇవ్వాలని రాయలసీమ రాష్ట్ర సమితి (ఆర్ఆర్ఎస్) అధ్యక్షుడు కుంచం వెంకటసుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. ప్రత్యేక రాయలసీమ కోసం ఆమరణ నిరాహారదీక్షకు పూనుకుంటానని హెచ్చరించారు. ప్రత్యేక రాయలసీమకు ప్రవాసాంధ్రుల మద్దతు కూడగట్టేందుకు మంగళవారం బెంగళూరుకు విచ్చేసిన ఆయన ఇక్కడి తెలుగు పాత్రికేయులతో మాట్లాడారు. 2009 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ఓటర్లు సమైక్యాంధ్రప్రదేశ్‌కే ఓట్లు వేశారని, తన ఉనికిని కాపాడుకేందుకు కేసీఆర్ ప్రాంతీయ విభేదాలు రెచ్చగొడుతున్నారని విమర్శించారు. టీఆర్ఎస్ వత్తిడికి కేంద్రం లొంగిపోరాదన్నారు. పొట్టి శ్రీరాములు, ఎన్టీరామారావు విగ్రహాలను అవమానిస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# నగరానికి రావొద్దు: కమిషనర్

ఈనెల పదోతేదీన హైదరాబాద్ నగరంలో 144 సెక్షన్ అమలులో ఉంటుంది... చలో అసెంబ్లీ కార్యక్రమానికి గ్రామాల నుంచి ఎవరూ సాహసించి రావద్దని నగర పోలీసు కమిషనర్ ప్రసాదరావు పేర్కొన్నారు. ఎవరైనా వస్తే వారిని అదుపులోకి తీసుకునేందుకు ప్రత్యేక పోలీసులు బృందాలు రైల్వేస్టేషన్‌లు, బస్టాండ్లలో ఉన్నాయని చెప్పారు. చలో అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రజలు ఆర్టీసీబస్సుల్లో, రైళ్లలో, ఇతర వాహనాల్లో పెద్ద సంఖ్యలో రానున్నట్టు సమాచారం ఉందన్నారు. జంటనగరాల్లో వస్తున్న ప్రతి వాహనాన్ని తనిఖీ చేయనున్నట్టు తెలిపారు.

Edited, Printed Published Owned by
***Yousufuddin* Bharathi**
Printed at Aina Printers,
22-8-45/5/11, Jamal Market, Chatta Bazar,
Hyderabad-500 002, Published
at ***Kalanjali House***
17-7-210/1, Naga Bowli, Yakutpura, Hyderabad-23.
**Ph: 9866795619**

# నిమ్స్ వద్ద తలసానిని అడ్డుకున్న టీఆర్ఎస్ కార్యకర్తలు

హైదరాబాద్, డిసెంబర్ 9 : కేసీఆర్‌ను పరామర్శించేందుకు బుధవారం తెలుగుదేశంపార్టీ నాయకుడు తలసాని శ్రీనివాస్ యాదవ్ నిమ్స్‌కు వెళ్ళగా అక్కడ టీఆర్ఎస్ కార్యకర్తలు ఆయనను అడ్డుకున్నారు. తలసాని 'గో బ్యాక్' అంటూ నినాదాలు చేశారు. ఓ కార్యకర్త ఆయన వాహనం టైర్‌లో గాలి తీసివేశాడు.

# ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి: కిషన్‌రెడ్డి

హైదరాబాద్: తెలంగాణ విషయంలో ముఖ్యమంత్రి రాజీనామా చేయడమో లేక మంత్రుల నోరు మూయించడమో చేయాలని భాజపా శాసనసభాపక్ష నేత కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. గ్రేటర్ హైదరాబాద్‌ను ఏదో విధంగా మజ్లిస్‌కు ధారాదత్తం చేసేందుకే మంత్రులు తమ ఇష్టానుసారం మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్‌కు ఎన్ని నాలుకలో రోశయ్య స్పష్టం చేయాలని కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. భాజపా, తెరాస, సీపీఐ కలిసిపోయాయని సీఎం వ్యాఖ్యానించడాన్ని ఆయన తప్పుబట్టారు. తెలంగాణ ఆపడం కోసం రోశయ్య దొడ్డి దారులు వెతుకుతున్నారని కిషన్‌రెడ్డి ఆరోపించారు.

# కళాంజలి సినిమా

## ప్రీతి సరసన అసీమ్

బాలీవుడ్ కథానాయకుడు అసీమ్ మర్చంట్ తమ స్వీయ నిర్మాణ సంస్థ లైమ్‌లైట్ మోషన్ పిక్చర్స్ ప్రై. లిమిటెడ్‌పై ఓ చిత్రాన్ని నిర్మించడానికి రంగం సిద్ధం చేశారు. ఇందులో ఆయనే కథానాయకుడు. ప్రీతి



జింటాను కథానాయికగా ఎంచుకున్నారు. ఇప్పటికే చిత్రీకరణ ప్రారంభమయింది. అసీమ్ మర్చంట్ గతంలో సల్మాన్ ఖాన్ కథానాయకుడిగా నటించిన 'వాంటెడ్' సినిమాలో నటించారు. ఈ నెల 11న విడుదల కాబోతున్న 'అసీమా' చిత్రంలోనూ ఆయన కీలక పాత్రను పోషించారు. దీని తరవాత ఆయన నటించిన 'బస్‌స్టాప్' చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. ప్రీతి సరసన అసీమ్ నటిస్తున్న చిత్రానికి సంబంధించిన వివరాల్ని గోప్యంగా ఉంచుతున్నారు. త్వరలోనే పూర్తి వివరాలు ప్రకటిస్తారు.

## మీరా ప్రధాన చిత్రం 'మోక్ష'

శ్రీకాంత్ వేములపల్లి దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'మోక్ష'. మీరా జాస్మిన్ ప్రధాన పాత్రధారి. పి.అమర్‌నాథ్‌రెడ్డి నిర్మాత. దర్శకుడు మాట్లాడుతూ "హరర్ తరహా చిత్రమిది. మీరా జాస్మిన్ నటన హైలైట్‌గా నిలుస్తుంది. రాజీవ్ మోహన్ పాత్ర కూడా కీలకమైనది. అన్ని వాణిజ్య అంశాలను మెండుగా జోడించాం. మోక్ష ఎవరు? అసలు ఆమె కథేంటన్నది ఆసక్తికరమ"ని అన్నారు. నిర్మాత మాట్లాడుతూ "రామోజీ ఫిల్మ్‌సిటీలో తొలి షెడ్యూల్‌ను పూర్తిచేశాం. 80 శాతం షూటింగ్ పూర్తయింది. వచ్చేనెల్లో చెన్నైలో పాటల్ని, పతాక సన్నివేశాల్ని తెరకెక్కిస్తాం. దాంతో షూటింగ్ మొత్తం పూర్తవుతుంది. గ్రాఫిక్స్‌కు ప్రాధాన్యత ఉన్న చిత్రమిద"ని అన్నారు. నాజర్, రాహుల్ దేవ్, రాజ్యలక్ష్మి కీలక పాత్రధారులు. కెమెరా: ఆర్.పి.వెంకట్, సమర్పణ: పి.హిమబిందు.



## రిషి, సౌమ్య 'దమ్మున్నోడు'

రిషి, సౌమ్య కలిసి నటించిన చిత్రం 'దమ్మున్నోడు'. బి.వి.వి.చౌదరి దర్శకుడు. ఎ.రాజు నిర్మాత. చిత్ర బృందం మంగళవారం విలేఖరుల సమావేశాన్ని ఏర్పాటు చేసింది. నిర్మాణ సారథి ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ "పూర్తిస్థాయి యాక్షన్ చిత్రమిది. కథానాయకుడు చేసే సాహసాలు ఆకట్టుకుంటాయ"ని అన్నారు. ఈ నెలాఖరున చిత్రాన్ని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్టు నిర్మాత పేర్కొన్నారు.

